
మద్దిపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు


వెల్లంపల్లిలో వైఎస్సార్ జయంతిలో పాల్గొన్న ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, నాయకులు


కరవదిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


సంతనూతలపాడులో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున


చీమకుర్తిలో అన్నదానం చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, నాయకులు

ప్రజా సంక్షేమ సారథి

వైఎస్సార్


నాగులుప్పలపాడులో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

- మాజీ మంత్రి మేరుగు నాగార్జున
- ఘనంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి
- వాడవాడలా విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు


దేవరపాలెంలో కేకు కట్ చేస్తున్న మాజీ జెడ్పీటీసీ గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి


బీ నిడమానూరులో నివాళులర్పిస్తున్న నాయకులు


ఒంగోలు 33వ డివిజన్‌లో కేకు కట్ చేస్తున్న కార్పొరేటర్, కో ఆప్షన్ మెంబర్, నాయకులు

మద్దిపాడు: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మాత్రమే అని మాజీ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా వాడవాడలా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. మద్దిపాడులోని కళాకేంద్రం వద్ద ఉన్న దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మేరుగు పాల్గొని ప్రసంగించారు. వైఎస్సార్ మరణించి 15 సంవత్సరాలైనా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన చేసిన మేలు ప్రజల మనసులను తాకిందని కొనియాడారు. ఆయనను ప్రజలు జీవితకాలం గుర్తుంచుకుంటారన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, నాయకులు మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, మద్దా లక్ష్మీనారాయణ, జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు బెజవాడ రాము, తేళ్ల పుల్లారావు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు నారా సుబ్బారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మూసా, పల్లపాటి అన్వేష్, సన్నపురెడ్డి రమణమ్మ, చిన్న, శ్రీనివాసరావు, ప్రసన్నాంజనేయరెడ్డి, పిచ్చిరాజు, ఎంపీటీసీ సభ్యులు మంద సమాధానం, దేవదాసు, సర్పంచ్‌లు ఏడుకొండలు, నాగమల్లీశ్వరి, బొమ్మల రామాంజనేయులు, దుడ్డు వినోద్, శ్రీరామమూర్తి, అశోక్, సింగయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెల్లంపల్లిలో...

మద్దిపాడు మండలంలోని వెల్లంపల్లి గ్రామంలో ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్ యూత్ ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నలమలపు సుబ్బారెడ్డి, సత్యన్నారాయణరెడ్డి, కాకర్లపూడి రజని, వైఎస్సార్ యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మరపురాని మహానేత.. వైఎస్సార్...

నాగులుప్పలపాడు: మనసున్న నాయకుడిగా ప్రజలందరి మదిలో మరుపురాని మహానేతగా వైఎస్ రాజశేఖరరెడ్డి నిలిచిపోతారని మాజీ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా నాగులుప్పలపాడు కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి సోమవారం నివాళులర్పించారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇనగంటి పిచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబుతో కలిసి మేరుగు నాగార్జున కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మేరుగు నాగార్జున మాట్లాడుతూ సమాజంలోని అందరి సంక్షేమం కోసం డాక్టర్ వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలు చిరస్థాయిగా ప్రజల మనసులో నిలిచిపోయాయన్నారు. ఆయన స్ఫూర్తితో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా ఐదేళ్ల పాటు పేదల సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు. అనంతరం పొగాకు ఎరువుల ప్రాగణంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పోతవరం గ్రామంలో ఎంపీపీ దంపతులు అంజమ్మ కృష్ణారెడ్డి నాయకులు, కార్యకర్తల సమక్షంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. బీ నిడమానూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ వడ్డి ముక్కల శ్రీను, నాయకులు పులిచర్ల పరంధామిరెడ్డి, డాకా కృష్ణారెడ్డి, తదితరులు నివాళులర్పించారు. మాచవరం గ్రామంలో సర్పంచ్ ఇనగంటి సీతారావమ్మ రమణారెడ్డి నివాళులర్పించారు. కండ్లగుంటలో వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, కంచర్ల సుధాకర్, కుమ్మారి సుధాకర్, పోలినేని కోటేశ్వరరావు, సర్పంచ్‌లు పల్లెర్ల అంజిరెడ్డి, ఘట్టమనేని అశోక్, దేవరకొండ జయమ్మ, చిన్నం సుజాత సురేష్, మందా హెప్సీరాణి, పాలేరు నాగేశ్వరరావు, బత్తుల రవీన, శీలం రేణుక, ఎంపీటీసీ పాద పవన్, నాయకులు కోయి హనుమయ్య, మాదాసు రాంబాబు, కాటూరి ఆదియ్య, వెంకటేష్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చీమకుర్తి మండలంలో...

చీమకుర్తి: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను సోమవారం చీమకుర్తి మండలంలో ఘనంగా నిర్వహించారు. చీమకుర్తిలో జరిగిన కార్యక్రమాలకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మాజీ మంత్రి మేరుగు నాగార్జున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత బూచేపల్లి కల్యాణ మండపం వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెయిన్‌రోడ్డులోని పోలీస్‌స్టేషన్ వద్ద, గాంధీనగర్, ఎస్ఎస్‌పీ కాలనీల వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. ఎస్ఎస్‌పీ కాలనీలో స్థానికుల సహకారంతో అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని, వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, వైస్ చైర్మన్లు బాపతు వెంకటరెడ్డి, నలమల మాణిక్యం, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ...

చీమకుర్తి పట్టణ 5వ వార్డు కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య ఆధ్వర్యంలో వైఎస్ భారతి ట్రస్ట్ అధ్యక్షుడు పాటిబండ్ల రాజసులోచనతో కలిసి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. దేవరపాలెంలో మాజీ జెడ్పీటీసీ గంగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పులి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కేకు కట్ చేసి వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు.

సంతనూతలపాడు మండలంలో...

సంతనూతలపాడు మండలంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి మేరుగు నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొని కేకు కట్ చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. తక్కెళ్లపాడులో స్థానిక సర్పంచ్ ఆలూరి సుశీల, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో...

ఒంగోలు రూరల్: మండలంలోని కరవదిలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీటీసీ మన్నే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కరవది సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కే శ్రీనివాసరావు, ఆర్య వైశ్య సంఘ మండల నాయకులు పేరకం సుబ్బారావు, ప్రసన్నకుమార్‌రెడ్డి, క్రాంతికుమార్, మేడికొండ కోటేశ్వరరావు, దార్ల బాబూరావు, గద్దల విజయ్, తాళ్లూరి రమేష్, కోటి వెంకట్రావు, శ్రీనివాసరెడ్డి, క్రాంతి, మన్నే నరేష్, తదితరులు పాల్గొన్నారు. ముక్తినూతలపాడులో ఒంగోలు 1-16 డివిజన్ల వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ రాయపాటి అంకయ్య ఆధ్వర్యంలో గుడిమెళ్లపాడు, ముక్తినూతలపాడు, కేశవరాజుకుంటలో వైఎస్సార్ సీపీ జయంతి నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. వైఎస్సార్ సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు. త్రోవగుంటలోని పాత పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకులు వై.సాంబశివరావు, సాంబయ్య, కట్టా గోపి, కే ప్రభాకర్‌రావు, రవి, 1వ డివిజన్ కార్పొరేటర్ సామ్రాజ్య ప్రభాకర్, గ్రామంలోని వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు.

ఒంగోలులో అల్పాహారం పంపిణీ...

ఒంగోలు: స్థానిక ప్రకాశం భవనం వద్ద పలు ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు వైఎస్సార్ జయంతి సందర్భంగా అభిమానాన్ని చాటుకున్నాయి. ఆర్ఎస్ఆర్ ఈవెంట్స్ అధినేత సుధాకరరెడ్డి, బీకే ఈవెంట్స్ అధినేత తెలగతోటి భరత్‌కుమార్, హన్నా ఈవెంట్స్ అధినేత నాగరాజు, ఏబీ ఈవెంట్స్ అధినేత చిన్న, ఆర్‌కే సప్లయర్స్, చిన్న, నాగరాజు, వలి, మురళి, కోటి, నరేష్, సాయి, చిప్పాలు దాదాపు 300 మందికి అల్పాహారం అందించారు. కార్యక్రమాన్ని పలువురు వైఎస్సార్ సీపీ నాయకుల చేతుల మీదుగా ప్రారంభించారు.

33వ డివిజన్‌లో...

ఒంగోలు 33వ డివిజన్ గాంధీనగర్‌లో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు పందీటి జేమ్స్, వైఎస్సార్ సీపీ నాయకులు పెద్దిరెడ్డి విజయభాస్కరరెడ్డి సహకారంతో కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంతకుమారి కేక్ కట్ చేసి వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్కే నాగూర్, దగ్గుబాటి జయరామిరెడ్డి, ఎక్స్ అఫీషియో మెంబర్ షేక్ రషీదా, 37వ డివిజన్ అధ్యక్షుడు జీవీఆర్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, నరసారెడ్డి, కోటిరెడ్డి, అంజి, గోవింద్, మిలటరీ కాలనీ నాగూర్, కొట్టే శ్రీనివాసరావు, రోహిత్ రెడ్డి, కుంటల బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నగరంలోని పలు డివిజన్లలో వైఎస్సార్ సీపీ నాయకులు స్వచ్ఛందంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కటింగ్‌ల తోపాటు పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు.

10వ డివిజన్‌లో...

ఒంగోలు సిటీ: స్థానిక 10వ డివిజన్ గాంధీనగర్‌లో వైఎస్సార్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు గద్దర్ సలోమాన్, గద్దర్ వీరమోహన్, గద్దల వినోద్, గద్దల ఆకాష్, గొల్లపాటి సంతోష్, గద్దల శరత్, గద్దల దాను, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తపట్నం మండలంలో...

కొత్తపట్నం: వైఎస్సార్ జయంతి వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపట్నం, ఈతముక్కల, అల్లూరు, మడనూరు, ఆలూరు, కె.పల్లెపాలెం, గాదెపాలెం, గుండమాల, మోటుమాల, పాదర్తి, గమళ్లపాలెం, వజ్జిరెడ్డిపాలెం, రాజుపాలెం, రంగాయపాలెం, సంకువారిగుంట గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైఎస్సార్ అమలుచేసిన పథకాలను గుర్తుచేసుకున్నారు. ఆయన బాటలోనే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు అమలు చేశారని కొనియాడారు. వైఎస్సార్ విగ్రహాల వద్ద అల్పాహారం, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మిట్నసల శాంతారావు, గుడి అరుణ, పురిణి వెంకట్రావు, యు.కోటేశ్వరరావు, ఆరిమూళ్ల స్వాతి, కో ఆప్షన్ మెంబర్ బాజీ, సర్పంచ్‌లు వి.ఆనందరావు, కోదూరి గోపి, పూనూరి మాధవి, కె.జయరావు, కె.సుబ్బరత్నమ్మ, సర్పంచ్‌లు నంబూరి సూర్యనారాయణ, దాచూరి గోపాల్ రెడ్డి, వీరేపల్లి రామచంద్రారెడ్డి, సామంతుల వీరారెడ్డి, ఏకొల్లు నాగేశ్వరరావు, తాటిపర్తి సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు ద్వారం నాగరాజు, తంబి కాంతారావు, కోదూరి శ్రీను, తంబి నరసింహారావు, గౌరవరపు శివాజీ, బేల్దారి రాము, కుమార్, మోటుపల్లి బాబు, తంబి వెంకటేశ్వర్లు, దోనె రామ్మోహన్‌రెడ్డి, గాలి ముసలారెడ్డి, నక్కన కోటిరెడ్డి, ఎం.సుధాకర్‌రెడ్డి, రాఘవ, కె.కోటయ్య, గంపాల వెంకటేశ్వర్లు, తంబి సురేష్, శివారెడ్డి, రామలింగారెడ్డి, వెంకారెడ్డి, రామకృష్ణారెడ్డి, శైలేష్, సుధాకర్‌రెడ్డి, పి.జానికిరామిరెడ్డి, ద్వారం మురళి, ఎ.లక్ష్మీనారాయణ, ఎం.వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, అడిగోపు లక్ష్మీనారాయణ, కె.బాలకోటయ్య, కట్ల రాజారావు, నరసారెడ్డి, కృష్ణారెడ్డి, ఎ.పుల్లమ్మ, కట్ల కుమారి, తాతా నాంచార్లు, తాతా శ్రీను, సుబ్రహ్మణ్యం, వెంకటనారాయణ, బద్దేల ప్రమోద్‌రెడ్డి, వెంకటాద్రి, వాయల రోశయ్య, చెంచురామిరెడ్డి, టి.శేషయ్య, రవీంద్ర, కృష్ణారెడ్డి, రాచ వెంకారెడ్డి, అంజిబాబు, కట్టా శ్రీను, సుదర్శ కోటేశ్వరరావు, పురిణి శ్రీనివాసరెడ్డి, కె.వెంకటరెడ్డి, చినిగే బ్రహ్మారెడ్డి, పురిణి బ్రహ్మారెడ్డి, కె.అనీల్, కొక్కిలగడ్డ నాంచార్లు, రాగాల బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


పేర్నమిట్ట రెడ్డిబజారులో వైఎస్సార్‌కు నివాళులు..


కొత్తపట్నంలో నివాళులర్పిస్తున్న నాయకులు


త్రోవగుంటలో...


ఒంగోలు 10వ డివిజన్ గాంధీనగర్‌లో...


ముక్తినూతలపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న రాయపాటి అంకయ్య


చీమకుర్తిలో పండ్లు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య


ఒంగోలులో అల్పాహారం పంపిణీ చేస్తున్న ఈవెంట్స్ సంస్థల అధినేతలు



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న 44, 45 డివిజన్ల కార్పొరేటర్లు, నాయకులు


కండ్లగుంటలో అన్నదానం చేస్తున్న వైఎస్సార్ యువత

సంక్షిప్తంగా

పురుగు మందుల షాపులో తనిఖీలు

ఒంగోలు రూరల్: రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పలు పురుగు మందుల షాపులు, రిటైల్, హోల్‌సేల్ దుకాణాలలో సోమవానం తనిఖీలు చేశారు. రాష్ట్ర కమిషనర్ కార్యాలయం నుంచి డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ లక్ష్మణ్, తిరుపతి విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఒంగోలు వ్యవసాయ శాఖాధికారి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. తొలుత దేసు వీరయ్య ఎరువుల షాపు, నరసింహారావు పురుగు మందుల షాపు, శాంతి సీడ్స్ విత్తనాల షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మరాదని, ప్రతిఒక్కరూ షాపు లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అధికారిక కంపెనీల నుంచి మాత్రమే సరుకు అమ్మాలని, రైతుల సంతకాలు తప్పనిసరిగా పొందాలని, స్టాక్ వివరాలు రిజిష్టర్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. చట్టానికి లోబడి ఎరువులు, పురుగుమందులు, విత్తనాల వ్యాపారం చేయాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించినట్లు ఒంగోలు ఏవో జి.కిశోర్‌బాబు తెలిపారు.

మున్సిపల్ కార్మికుడు మృతి

చీమకుర్తి: చీమకుర్తి మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న బత్తుల హనుమంతరావు (55) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మట్టి ఖర్చుల నిమిత్తం కమిషనర్ ఈశ్వరరాజు రూ.15 వేల నగదును హనుమంతురావు కుటుంబానికి అందించారు. సీఐటీయూ నాయకుడు పూసపాటి వెంకట్రావుతో పాటు తోటి మున్సిపల్ వర్కర్లు, శానిటరీ సిబ్బంది హనుమంతరావుకు నివాళులర్పించారు.

ప్రజలకు పరిశుభ్రమైన నీరందించాలి

మద్దిపాడు: ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని ఎంపీడీఓ శ్రీహరి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, టర్న్‌కాక్‌లు, ఏఎన్ఎంలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్న పరిస్థితులలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకులు శుభ్రం చేయించడం, తాగునీటి క్లోరినేషన్, పరిసరాల పరిశుభ్రత గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మహేంద్రరెడ్డి మాట్లాడుతూ గుండ్లకమ్మ సీపీడబ్ల్యూ స్కీమ్ ద్వారా అందిస్తున్న నీటిని క్లోరినేషన్ చేసి వదులుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చివరి ట్యాప్ వద్ద 0.2పీపీఎం క్లోరినేషన్ నీరు అందుతుందా లేదా అన్న విషయాలను నమోదు చేయాలని తెలిపారు. అనంతరం గ్రామాల్లో మురుగునీటిలో పెరిగే దోమలను నివారించడానికి అవసరమైన ఆయిల్ బాల్స్ తయారు చేసే విధానాన్ని ఆయన చూపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, గ్రామ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, టర్న్‌కాక్‌లు పాల్గొన్నారు.

బెడ్ అందజేసిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు


బెడ్ అందజేస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

ఒంగోలు టౌన్: చీమకుర్తి మండలం పాటిమీదపాలెం ఎస్సీకాలనీకి చెందిన కీర్తిపాటి ఇంద్రమ్మకు వెన్నుపూస విరిగి మంచానికే పరిమితమైంది. ఆమెకు అవసరమైన బెడ్‌ను హెల్పింగ్ హ్యాండ్ ద్వారా సేల్స్ ట్యాక్స్ కన్సల్టెంట్ దివంగత నరసింహం కుటుంబం సభ్యుల సహకారంతో సోమవారం రెడ్‌క్రాస్ ప్రతినిధులు అందజేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రకాష్‌బాబు, కొప్పోలు భీమేశ్వరరావు, శ్రీనివాసరావు, ఇంద్రమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఒంగోలు సిటీ: ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. సోమవారం ఒంగోలులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం నూతన కార్యక్రమాన్ని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డితో కలిసి దామచర్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంగోలులోని స్టాకు పాయింట్‌లో 1818 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. సీనరేజీ ఖర్చు, రవాణాఖర్చు, జీఎస్టీ కలిపి ప్రజలు టన్నుకు రూ.247 చెల్లిస్తే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో మైనింగ్ డీడీ జగన్నాథరావు, ఏడీ ఏరేషు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.